'ఛా...ఛా...'

ఒకేమూర్తి

"వైద్యో నారాయణో హరిః" అని వైద్యుణ్ణి నమ్ముతాం. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోటానికి వైద్యుల వారు మనకి కష్టం వచ్చినప్పుడు కాపాడుతూ, కొందొకచో వైకుంఠం కూడా చేరుస్తూ ఉంటారు. మరి, నారాయణుడు కదా!

నా చిన్నతనం ఓ కుగ్రామంలో గడిచింది.

మాఊళ్ళో సమస్త జనాభాకీ, వాళ్ళ వాళ్ళ సమస్త రోగాలకి పూచీకత్తు తీసుకొని తగ్గించే ప్రయత్నంలో తల మునక లయేవాడు ఒక్కడే ఒక్కడు మా అంజనేయులు డాక్టరు.

ఆయన్ని "కుక్క డాక్టరు" అని కూడా అనేవారు.

డాక్టరుకీ ముందు ఆ విశేషం రావటానికి ప్రచారంలో ఓ కథ ఉంది.

అంజనేయులు మాబాబాయికి గుంట ఓనమాల దగ్గర్నుంచి అయిదో క్లాసు వరకు క్లాసుమేటు.

మాఎదురింటి పెద్ద మేడ ఓ జమీందారుగారిదట. నేను బుద్ధెరిగిన దగ్గర్నుంచి నే నాయన్నిగాని, వారి కుటుంబ సభ్యుల్ని గాని చూసి ఎరగను. ఎప్పుడో ఆ జమీందారుగారు ఊరు విడిచి వెళ్ళిపోయారు. దానికనేక కారణాలు చెబుతారు. ఆయనకి కుక్కల పెంపకం మీద ఆసక్తి మెండని, ఆ ఆసక్తి ముదిరి, "కుక్కల రేసు" నిర్వహించటానికి ఆ స్థలో అయిదెకరాలు, మా ఎదురింటి మేడ వదిలి మిగిలింది అంతా అమ్మి

ఆ డబ్బు తీసుకొని కాశీకి వెళ్ళి కుటుంబ నమే తంగా సెటిలయ్యారని చెబుతారు. ఇదేమీ కాదు; వాళ్ళ వంటవాళ్ళ వంట రుచికి రోసి కాశీకి పారిపోయాడని మరి కొందరు చెబుతారు. ఏది ఏమయితే నేం దాంతో ఆ పెద్ద మేడ ఆ నలభీమ పాకాధివతుల పాలయిందిట.

పావం ఆంజనేయులు అయిదో క్లాసులో ఉండ గా ఊళ్ళో కలరా పాకి ఆంజనేయుల్ని వదిలేసి, ఆంజనేయులి పెద్దలు వంట గరిటెల్ని వదిలే సి చచ్చార్ట. దాంతో కన్నవారు కాటికి పోగా ఆంజనేయులు ఒంటరివక్షయి ఆ అమ్మా, ఈ అమ్మా పెట్టింది తింటూ వారాలు చేసుకుంటూ ఆ మేడలోనే నివసిస్తూ వచ్చాట్ట.

ఆంజనేయులికి వారాలు వంట వట్టి అయిదో క్లాసు మూడుసార్లు తప్పి ఇక చదువబ్బక చెట్లమ్మ టా, పుట్లమ్మటా బేవార్సుగా తిరుగుతూ తిరుగు తూ ఉండేవాట్ట. అప్పటికి మా బాబాయి ఎస్. ఎస్. ఎల్. సి. పాసయి కాలేజీలోకి, నేను ఫస్టు ఫారానికి చేరటం జరిగింది.

మాఇంటి వక్క జీమూత వాహనుడు ఉండేవా డు. ఆయన అసలు పేరేమిటో గాని, అందరూ ఆయణ్ణి ఈ పేరుతోనే పిలిచేవారు. మనిషి మాంచి దిట్టంగా ఒంటి నిండా బొచ్చుతో భల్లూకంలా ఉండేవాడు. వృత్తి వైద్యం- సెడు ఎఫెక్టు సంగీతం. వీరు ఒక చేత్తో ఊళ్ళోవాళ్ళకి వైద్యం చేస్తూ (అప్పటికి ఆంజనేయులు డాక్టరు కాలేదు), రెండో చేత్తో (!) ఊళ్ళో పెళ్ళి కాని ఆడపిల్లలకి సంగీతం నేర్పుతూ ఉండేవారు.

ఆంజనేయులి అడ్రసు చెట్లూ పుట్టలే కాబట్టి, ఆకుల లముల మీద రీసెర్చి చేస్తూ, ఏ రోగాని కేది మందో అవ్వలతోటి తాతలతోటి సంప్రదిస్తూ, ఆ నాలెడ్జితో ఎవరూ అడక్కపోయినా ఉచితంగా అందరికీ వైద్యం చేయటం మొదలెట్టాడు.

ముఖ్యంగా తులసి ఆకుల మీద అథార్టీ సంపాదించి ఏలకలు, లవంగాలూ, దాసిం చెక్క మొదలైనవి తులసితో కలిపి దంచి, గుళికల రూపేణానో, ద్రవ రూపేణానో రోగులకు అందిస్తూ ఉండేవాడు.

ఆంజనేయులి అదృష్టం బావుండి కొన్ని రోగా లు తగ్గాయి. దగ్గు, వడిశం మొదలు డెత్ బెడ్ వరకూ అదే వైద్యం చేస్తూ ఉండేవాడు.

పోయే ప్రాణి ఎవడైనా ఉంటే వాడి తాలూకు వాళ్ళు ఆంజనేయులు ఏ చెట్టు మీద ఉన్నా గాలించి తెచ్చి "రడీ మృతుడి" నోట్లో తులసి తీర్థం పోయించేవారు. ప్రతిఫలంగా కొంత దక్షిణ కూడా ఇచ్చేవారు.

ఆవిధంగా ఆంజనేయులు చేతుల మీదుగా తులసితీర్థం సేవించి అనేకమంది హాయిగా వరలోక గతు లయ్యారు.

ఈవిధంగా ఆంజనేయులి కీర్తి ప్రతిష్ఠలు పెర గటం, జీమూత వాహనుడి ప్రాక్టీసు పడిపోవటం (సంగీతం మినహా) ఒకేసారి జరిగింది.

ఆంజనేయులి చేతిలో చిల్లర ఏకంగా రూ పాయి, రెండు రూపాయల నోట్లలోకి మారటం ప్రారంభించాక అతనికి ఆశ ఎక్కువయింది.

దాని వర్యవసానం ఆంజనేయులి అదృశ్యం. మాబతుకులకి మళ్ళీ జీమూత వైద్యం తప్పలే దు.

** ** **

తొండ ముదిరి ఊసరవిల్లి అయినట్టు ఓ రెండు నెలల తరవాత ఆంజనేయులు మళ్ళీ మా ఊళ్ళో ప్రత్యక్షమయాడు. మనిషి వేషభాషలు మారిపోయాయి. ట్రిమ్‌గా తయారయాడు. ఎప్పు డు చూసినా సిరంజిలు, నూదులు ఉడకపె డుతూ కనిపించేవాడు.

మా ఊరి వెర్రి జనానికి ఊసరవిల్లి వింతయి, జీమూతుడు రోతయ్యాడు.

"ఇన్నాళ్ళూ ఏడకిపోయారు, బాబూ" అన్న జనఘోషకి, "ట్రెయినింగ్ అయొచ్చాలే" అన్న మాటలు వెర్రెక్కించి జనం ఎగబడ్డారు.

ఆంజనేయులు తులసి తీర్థం పేరెత్తకుండా, "ఇంజక్షన్ ఇస్తాను- కళ్ళు మూసుకోండి" అని జనాన్ని ఊరించాడు. సందేహం చెల్లా చెదర యింది.

దొరికిన ఒక్కణ్ణి ఒక చేత్తో లంఘించి పట్టుకొని రెండో చేత్తో సిరంజిలో మందు ఎక్కించే ప్రయ త్నం చేశాడు. కుదరక జబ్బ పట్టుకున్న చేతిని రెండో చెయ్యి సాయం అడిగింది.

అంతే-పట్టుపడ్డ భేతాళుడు వత్తాలేడు.

సిరంజి పట్నం నుంచి తెచ్చిన దగ్గర్నుంచి ఆంజనేయులి చేతులు గులగుల లాట్టం మొదలె ట్టాయి.

అసలు విషయం-

ఆంజనేయులు పట్నం వెళ్ళి ఓ ఎం. బి. బి. ఎస్. డాక్టరు గారి కాళ్ళు పట్టుకొని కాంపౌండరు గా జేరి, కట్లు కట్టటం, వాడిన సిరంజిలు, నూదులు స్టెరిలైజ్ చేయటం నేర్చాడు. ఒకరోజు డాక్టరు గారితో తనూ ఇంజక్షన్ చేస్తానంటే ఆయన ఆంజనేయుల్ని ఎగాదిగా చూసి, "నేను క్రిమి నల్ కేసులో ఇరుక్కోటానికి సిద్ధంగా లేను" అని ముక్తసరిగా సమాధానం చెప్పి తన పని తాను చేసుకోటం మొదలెట్టాడు. దాంతో ఒళ్ళు మండి డాక్టరుగారు ఏమరుపాటున ఉన్న సమయం చూసి చేతికందిన సిరంజిలు, నూదులు పొట్లం కట్టుకొని జండా లేపేశాడు. ఇంతచేసి నా, "ఇంజక్షన్ పేషంట్" దొరకనందుకు ఆంజనే యులు కన్నీరు పెట్టుకుంటున్న శుభ సమ యంలో-మాఊళ్ళో ఒకడికి కుక్క కరిచింది.

ఆ కుక్క కరిచిన వాణ్ణి తీసుకొని ఓ నలుగురు తోడొచ్చారు. ఆంజనేయుల్ని వైద్యం చేయమన్నా రు. ఆంజనేయులు ఎగిరి గంతేసి తన డొక్కు

సైకిలెక్కి "ఇప్పుడే వస్తా నుండండి" అని టౌను కేసి పరిగెత్తాడు.

క్షణంలో టౌనులో వాలి తెరిచి ఉన్న ఒక మెడికల్ షాపులో దూరి, "కుక్క మందుందా?" అని ఒగరొస్తూ అడిగాడు.

షాపువాడు ఆంజనేయుల్ని అనుమానంగా చూ స్తూ, "మీది ఆల్సేషియనా, ఊరకుక్కా-అయినా, పాపం దానికేం రోగం?" అని కుశల ప్రశ్న లేశాడు.

"రోగం కుక్కకి కాదయ్యా-మనిషికి. కుక్క కరి చింది, అర్జంటుగా కుక్క మందియ్యి" అంటూ తొందర చేశాడు ఆంజనేయులు.

షాపువాడు మరీ తొందరచేస్తూ- "అరెరె, ఆ మందిక్కడ లేదండి, తొందరగా ఆస్పత్రి కెళ్ళండి, లేకపోతే ప్రమాదం" అని అన్నాడు.

ఆంజనేయులు కోపంగా ముఖం పెట్టి- "కుక్క కరిచింది నా పేషంటు కండి, నాకు కాదు... నర్లెండి, మాంచి పవర్‌ఫుల్ ఇంజక్షన్ మందే దన్నా ఉంటే ఇవ్వండి" అని కేవ్వడ్డాడు.

ఆంజనేయుల్ని వదిలించుకోడానికి షాపువాడు చేతికొచ్చిన మందిచ్చి పంపేశాడు.

అది పట్టుకొని రివ్వున మాఊళ్ళోవాలి వెంటనే సిరంజిలోకి మందెక్కించి రోగ జబ్బును భల్లూ కపు పట్టుపట్టి ఖన్నున గుచ్చాడు.

అది ఆంజనేయులు తన జీవితంలో మొట్ట మొదటిసారి ఇచ్చిన ఇంజక్షను. కుక్క కాటుకి బొడ్డు చుట్టూతా నూదిపోట్లే నరైన వైద్యం అని (అదీ యాంటీ రేబిస్ మందు దొరికితే) మా ఆంజనేయులికి తెలీదు.

ఇంజక్షన్ పడ్డ వెంటనే కుక్క రోగి (క్షమించాలి, కుక్క కరిచిన రోగి) బాధంతా మర్చిపోయి నవ్వు కుంటూపోయాడు ('పోయాడు' అనగా తన ఊరికి వెళ్ళాడని మాత్రమే అర్థం).

అంతే—

తెల్లారే సరికి మా ఊరి చుట్టువట్ల ఉన్న ఓ ఇరవై పల్లెటూళ్ళ కీ వార్త పాకిపోయింది. తీర్థ ప్రజలా కుక్క రోగులు బళ్ళు కట్టుకొని మాఊరు రావటం మొదలెట్టారు. ఆంజనేయులి మీద అను మానం ఉన్న వాళ్ళు సందేహ నివృత్తి కోసం కుక్క చేత కరిపించుకొని మరీ వైద్యం చేయించుకొని సంతృప్తి పడ్డారు.

ఆవిధంగా ఆంజనేయులు కుక్కల స్పెషలి స్టుగా, కుక్క డాక్టరుగా సెటి లయ్యాడు.

ఆంజనేయులి పేరు ఈవిధంగా మరుమోగిపో తున్న తరుణంలో సిటీలో డాక్టరు కోర్సు ఆఖరి సంవత్సరం చదువుతున్న మాబాబాయి శెలవల కని ఇంటి కొచ్చాడు.

ఆంజనేయులి వైద్య విధానం తెలుసుకొని బాబాయి ఆంజనేయుల్ని కోప్పడుతూ, "నీ రోగు లెవరూ సరిగా కుక్క కాటు తిని ఉండరు కాబట్టి బతికిపోయారు. అయినా, కుక్క కరిస్తే 14 ఇంజక్ష న్లు బొడ్డు చుట్టూ పొడవాల్సిన కోర్సు ఉంది. నువ్వేమో జబ్బకి ఇంజక్షన్ చేస్తున్నా నంటున్నావు జాగ్రత్త, ఎవడికైనా చావు బతుకుల మీద కొచ్చిందో నిన్ను కుక్కను కొట్టినట్లు కొడతారు రేయ్" అని హితబోధ చేశాడు.

"పోదూ బడాయి... అలా ఎవడి ప్రాణం మీద కన్నా వస్తే తులసి తీర్థం లేదూ!" అని కొట్టిపా రేశాడు ఆంజనేయులు.

మాబాబాయి ఆకాశం వంక చూసి దణ్ణంబెట్టి శెలవ లయిపోగానే తిరిగి సిటీకి వెళ్ళిపోయాడు.

** ** **

ఎప్పుడూ రాంది నా కో రోజు జ్వరం వచ్చింది. వైద్యానికి ఎవడా అని చూస్తే కుక్క డాక్టరు తప్పితే నా కెవరూ కనిపించలేదు. అతగాడి దగ్గర కెడతానికి నేను సందేహిస్తుంటే మా ఇంట్లో పెద్ద లు కూకలే ేస కుక్క డాక్టర్ని తోలుకొచ్చారు.

వస్తూనే ఆయన నా నాలిక, కళ్ళు, ముక్కు మొ।। జ్ఞానేంద్రియాలు తెరిచి చూ ేస పరీక్షిం చి, తల వంకించి ేసరంజి ేసద్ధం చేసుకొని నా జబ్బ పట్టుకున్నాడు. ఆ క్షణంలో నాకు భయం బదులు ఉత్సుకత కలిగింది-ఆంజనేయు లు ఎలా ఇంజక్షన్ ఇస్తాడా అని.

జబ్బ ఎడంచేత్తో బంధించి, కుడిచేతిలో ఉన్న ేసరంజి నూదిని తొంభై డిగ్రీల యాంగిల్ పెట్టి పొడవబోయాడు. నేను ఆ తొంభై డిగ్రీలని మార్చి, నలభై అయిదు డిగ్రీకి తగ్గించమన్నాను. ఆంజనే యులు బుల్‌డాగ్‌లా గుర్రుమని, "డాక్టరు నువ్వా, నేనా?" అని క ేసరి నూది దింపనే దింపాడు.

వారం రోజులు చెయ్యి లేవలేదు. పొడిచిన చోట కదుం కట్టి దారా ేసంగ్ జబ్బలా మారి లావుగా తయారయింది. దాన్ని చూసుకొని ము రి ేసపోతూ జ్వరం సంగతి మరిచిపోయాను.

గవరయ్యగాడు మాపాలేరు. వెధవ ఎంత తిన్నా గరిటలా ఉండటం తప్పితే బలవలేదు వాడు. అప్పట్లో మా ఊళ్ళో పాతళ్ళు తవ్వి ధాన్యం దొంగిలించే దొంగల భయం ఎక్కువయింది. అందుచేత మా తాతయ్య గవిరిగాణ్ణి మా ఇంట్లో వడుకోమని పాతర్లు కావిలి కాయమన్నాడు.

గవరయ్యగాడు శుబ్బరంగా గురకతీ ేస తెల్లా రుఝామున లేచి కావిలి కాయటం మెదలెట్టేవా డు. ఉబుసుపోకకి ఉద్యోగ విజయాల్లో కృష్ణుడి పద్యాలు పెద్దగా సాధన చేసే వా డా సమ యంలో. వాడి సాధన తగలెయ్య మాకు నిద్రపట్టక చచ్చేవాళ్ళం.

అప్పటికీ మా తాతయ్య నిద్దర్లోనే 'ఆపరా నా కొడకా..." అని సంస్కృతాంధ్రాలు మిళితం చే ేస క ేసరేవాడు.

వాడు, "ఉండం డెహె-తమరు తొంగోండి" అని పునః క ేసరి వేరే రాగం ఎత్తుకునేవాడు.

అలాంటి గవరయ్యగాడి సంగీత సాధనక కిని ేస ఒకరోజు పక్కవీధిలోని కుక్క నిద్రాభంగం అయిందో, లేక తన డ్యూటీ వీడెవడో చేస్తున్నాడనే కోపమో తెలీదు... చప్పుడు చేయకుండా వచ్చి గవరయ్య గాడి పిక్క కొరికి పరిగెత్తిపోయింది.

పాపం గవరయ్యగాడు తాదాత్మ్యంతో అప్పటి దాకా తీస్తున్న రాగం ఒక్క క్షణం ఆగినా, కుక్కగా రు వడ్డించిన వడ్డన ఫలితంగా కొత్తగా, "నెప్పి రాగం" ఒకటి మిళాయించి బహు అందంగా పాడటం మొద లెట్టాడు. వక్కింట్లో నిద్రపోతున్న జీమూ తవాహనుడు ఆ రాగం విని, 'ఆహా! వీడె మ్మ కడుపుకాలా-ఏం కొత్త రాగం కనిపెట్టాడ్రా! ఇంతకాలం ఊరంతటికీ సంగీతం చెపుతున్న నాకే తట్టలే దీ రాగం, త్యాగయ్య తరవాత ఈ గవరయ్య గాడొక్కడే వాగ్గేయకారుడని' ఆ రాగం వింటూ ముక్కుమీద వేలేసుకుని నిద్రపోయాడు.

నేను మాత్రం భరించలేక వినుక్కుంటూ లేచి వెళ్ళి, "ఏమయిందిరా, గవిరిగా" అని అడిగాను. వాడు ఏడుస్తూ కుక్క కాటు సంగతి చెప్పాడు.

"ఒరోరీ! దీని కింత ఏడుపెందుకురా-కుక్క డాక్టరు లేడూ?" అని సముదాయించి వాణ్ణి తీ ేస కెళ్ళి, ఆంజనేయుల్ని తలుపు కొట్టిలేపి సంగతి చెప్పాను.

ఆంజనేయులు గవిరిగాణ్ణి కూచో బెట్టి, ేస రంజి ేసద్ధం చేసుకొని అలవాటు చొప్పున ఎడం చేత్తో పేషంటు జబ్బ పట్టుకొన్నాడు. పాపం ఇద్దరి కీ స్పర్శ కలగలేదనుకుంటాను. డాక్టరు తన గుప్పె ట చూసుకున్నాడు. ఆ గుప్పెట లోపల చుట్టుకొల తకి, గవిరిగాడి జబ్బ చుట్టుకొలతకి అరమైలు ఎడం ఉంది. ఇక లాభం లేదని డాక్టరు పేషంటు గారి చేతిని వడి ేస పిడికిలి నన్నంచే ేస పట్టుకు ని, మరూ లుగా తొంభై డిగ్రీల యాంగిల్‌లో ఇంజక్షన్ పొడిచాడు.

ఆశ్చర్యం-నూది గవిరిగాడి దండకి ఇటు నుంచి అటు దిగబడింది. ఆంజనేయులు నిద్దర మత్తులో అదేమీ పట్టనట్టుగా ేసరంజి నొక్కేశా డు. మందు నుబ్బరంగా నూది చివర్నుంచి కింద వతనమై పోయింది.

ఇదంతా నేను క్రీ గంట చూస్తూ నవ్వు వస్తున్నా ఆపుకున్నాను గాని, అసలు నం గతి ఇద్దరు వెధవలూ గమనించలేదు.

ఇంజక్షన్ అయిన తరవాత గవిరిగాడు చిద్విలా సంగా బొప్పాయి గొట్టం లాంటి తన చేతిని ఝాడిస్తూ ఆరోగ్యవంతుడై పోయాడు.

బాబాయి చెప్పినట్టు కుక్క వన్ను సరిగా దిగి ఉండి ఉండదు వెధవకి.

** ** **

ఉరు మురమకుండానే మెరుపు మెరి ేసనట్టు కుక్కలరాణి తన మాతృమూ ర్తితో మా ఊళ్ళో దిగబడింది. కుక్కలరాణి అంటే ఎవరో కాదు. మా మాజీ జమీందారు గారి కుమార్తె. జమిందారు గారు తన యావదా ేస్తని కుక్కల పోషణార్థమై తగల ేస, టైమొచ్చి కాశీలో కాలం చేశారట. ఇక ఆ ఊళ్ళో ఉండలేక వారి భార్య అన్నపూర్ణమ్మగారు కూతుర్ని. చరా ేస్తగా మిగిలిన కుక్కల్ని తీసుకొని సొంత ఊరు చేరుకొంది. వాళ్ళు రాగానే మా వాళ్ళుఉ మాగవిరిగాడి చేత ఆ మేడంతా బూజు దులిపించి, శుభ్రం చేయించి చేతనైన సాయం చేశారు.

ఇప్పు డొచ్చింది మా ఆంజనేయులికి అసలు కష్టం. ఇన్నాళ్ళూ ఏకఛత్రాధి పత్యంగా ఆ మేడను ఏలి, ఇప్పుడేమో అర్థాంతరంగా ఇంటివాళ్ళు ఊడిపడితే గతేంగాను? అందుచేత తనకీ ఆ ఇంట్లో హక్కు ఉందని వాదించాడు. ఆ వాదనకి అన్నపూర్ణమ్మగారు కాళ్ళిరగ్గొట్టి కుక్కల్ని వదిలి కండ లూడదీస్తానన్నది. ఇక లాభం లేదని మా తాతయ్యని మధ్యవర్తిగా పెట్టుకున్నాడు ఆంజనే యులు.

తాతయ్య-ఆంజనేయులు కేను రికమెండ్ చేశా డు. తమకి వంటచే ేస పెడితే ఇంట్లో ఉండటాని కి అభ్యంతరం లేదని అన్నపూర్ణమ్మగారు శెలవిచ్చా రు. ఆంజనేయులు కన్నీళ్ళు పెట్టుకొని తనిప్పుడు డాక్టర్ని తనకు వంట కూడా రాదని చెబితే, "ఆఁ-నీ బొంద, మీ పెద్దలు మాకు వంట వాళ్ళు కాదా, నీకు వంట రాకపోవట మేమిటి, చే ేసపె ట్టు" అని నడ్డిన చెయ్యేసుకొని మరిచిపోయిన రాజసం కా సేపు గుర్తుకు తెచ్చుకున్నారు అన్న పూర్ణమ్మగారు. ఆంజనేయులు అటూ ఇటూ చూ ేస లటక్కన కాళ్ళు పట్టేసుకున్నాడు. పాపం, ఆమె కరిగిపోయి, "సరే, ఆ మూ లగదిలో వడేడు" అని అనుమతించారు.

రోజులు గడిచిపోతున్నాయి. కుక్కల రాణికి పెళ్ళీడు వచ్చినా కుక్కల్తో ఆడుకోటం అలవాటు పోలేదు. అప్పుడప్పుడూ ఆంజనేయుల్తో వాటికి వైద్యం కూడా చేయిస్తుంది.

మా బాబాయి చదువు ముగించుకొని వచ్చేశా రు. ఉద్యోగం చేద్దామా లేక ప్రైవేటు ప్రాక్టీసు చేద్దామా అని ఆలోచిస్తుంటే, "ఈ ఊళ్ళో ప్రాక్టీసు చే స్తే నా ధాటికి తట్టుకోలేవు రొరేయ్, కావాలి స్తే పట్నంలో చేసుకోపో" అని ఆంజనేయులు భయ పెట్టాడు. కాలం ఖర్మం కలి ేస రావాలి గదా అని బాబాయి నవ్వి ఊరుకున్నాడు.

ఆరోజు—

ఊరంతా మటు మణిగింది. ఉన్నట్టుండి ఎదు రింటి మేడలో నుంచి కుక్కలరాణి ఆర్తనాదం వినవడింది. ఆ తరవాత కా సేవటికి అన్నపూర్ణ మ్మ గారి తిట్లు శాపనార్థాలు కూడా వినవడ్డాయి. మా ఇంటిల్లి పాదిలేచి ఆదుర్దాగా పరిగెత్తుకుని వెళ్ళాం.

అక్కడ ేసను-కుక్కలరాణి ఏడుస్తున్నది. ఆంజనేయులు భయం భయంగా ఆ గది మూ లన నక్కి ఉన్నాడు. అతని చుట్టూ కుక్కలు ఎప్పుడు పైన వడి పీకుదామా అని రడీగా ఉన్నా యి. అన్నపూర్ణమ్మ గారి గొంతు ఖంగు మంటోంది, "నువ్వు మనిషివా, పశువ్వా? అన్నం తింటున్నావా? గడ్డి తింటున్నావా, కుక్కవెధవా తిన్నది అరక్క అమ్మాయి మీద అమాయిత్యం చేయబోతావుట్రా, వంట వెధవ్వి... నువ్వు డాక్ట రువా, నీ పీనుగెళ్ళా, నిన్ను యములాళ్ళు లాక్కుపోనూ, ఇంకాస్తుంటే అమ్మాయి బతుకు..." దుఃఖం అడ్డొచ్చి కొంగు నోట్లో కుక్కుకుంది. రాణి అమ్మని వాటేసుకుని బావురుమంది. బాబాయి కేవయిందో తెలీదు ఝఁయ్యన ఆంజనేయులి మీద కెళ్ళి చొక్కా పట్టుకొని దొడ్లోకి తీ ేసకెళ్ళి నాలుగు ఉతికాడు.

తెల్లారింది—

ఆంజనేయులు ఊళ్ళో కనిపించలేదు.

** ** **

కుక్కలరాణి మాపిన్ని అయింది. మాబాబాయి ఊళ్ళోనే ప్రాక్టీసుబెట్టి అప్యాయంగా మా పిన్ని నో కంట, ప్రాక్టీఓఉ నింకో కంట చూసుకుంటున్నాడు.

ఆ మధ్య విచారి స్తే, ఆంజనేయులు పట్నంలో ప్రాక్టీను పెట్టినట్టు, వాడి ప్రాక్టీను మూ డు కుక్క లు ఆరు భౌ భౌ లతో అలరారుతున్నట్టు తెలి ేసంది.

అవున్లెండి- మహా పట్టణాల్లో వీధికో నలుగురు డిగ్రీల్లేని డాక్టర్లు, "ఇక్కడ గుప్తరోగములు సాఫీగా తగ్గించబడును, ఆపరేషన్ లేకుండా వరిబీజం తగ్గింపు, మూ లశంకని అనుమానంగా ఉందా-మా దగ్గరకు రండి, కాన్సర్ కొన్ని నిముషములలో మా ఎలక్ట్రిక్ వైద్యంతో మటు మాయం, ఇలా బోర్డులు పెట్టుకొని బతుకుతున్నారు. ఆ వీధికుక్కల్లో మా ఆంజనేయులు కూడా ఓ ఊరకుక్కయి బతక టంలో తప్పేమున్నది?!

ఊరకుక్కలు కూడా తిని పారే ేసనవి తిని బతుకుతాయి కాని, మోసం చెయ్యవు. అదీ సంగతి.

*

ఆఫీసు నుంచిప్పుడే ఫోనొచ్చింది!
టేబుల్ మీద మేటోపీ మర్చిపోయారట!!